**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10-06-2018.**

## విజయవాడ పోలీస్ సిబ్బందికి మరియు ముస్లీమ్ సోదరులకు ఇఫ్తార్ విందు

విజయవాడ నగరంలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి మరియు ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ పురస్కరించుకుని ది.10.06.2018వ తేది ఏ-కన్వెన్షన్ సెంటర్ నందు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారు నగరంలో పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి మరియు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియపి వారికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...రంజాన మాసం చాలా పవిత్రమైన రోజులు అని ఈ మాసంలో ముస్లీంలు పవిత్రంగా, నిష్టగా, ఓపికతో ఉండి ఉపవాస దీక్షలు చేస్తారని, చెడు అలవాట్లను మాని ప్రతి ఒక్కరు నిష్టతో ఉండుట వలన తమ ఆరోగ్యాన్ని కాపోడుకోవడమే కాకుండా తమ చుట్టు ప్రక్కల వారి ఆరోగ్యాన్ని కాపాడిని వారు అవుతారని, ప్రపంచంలో భారత దేశమునకు ఒక విసిష్టత ఉన్నదని, ప్రపంచ భారత దేశంలో అన్ని మతాలా సమ్మేళనము, సర్వమతాలను సమానంగా చూసేది ఒక్క భారత దేశంలోనే అని, దీని ద్వారా మత సామరస్యాని చాటి చెప్పి ప్రజలందరికి తెలియచేయాలని అన్నారు.

ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్క పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముస్లీములందరికి ఇఫ్తార్ విందును అందించుట ద్వారా ఇది మత సామరస్యానికి ప్రతీకగా సమాజానికి చాటి చెప్పడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐపిఎస్ గారు, విజయవాడ లా & ఆర్డర్ డిసిపి-1 డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డి.సి.పి శ్రీ బ్రహ్మారెడ్డి ఐపిఎస్ గారు, క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం గారు, ఐ.ఎస్.డబ్ల్యూ శ్రీ అమర్‌నాథ్ గారు, విజయవాడ లా & ఆర్డర్ డిసిపి-2 శ్రీ నావబ్ జానీ గారు మరియు నగరంలో పని చేస్తున్న ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పిలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, హోమ్‌గార్డ్ సిబ్బంది, మరియు ముస్లీం పెద్దరులు తదితరులు పాల్గొన్నారు.

--- xx ---